నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 24-7-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 286 పేజీలు: 4 వెల: రూ.1/-

బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి : మంత్రి తలసాని

హైదరాబాద్ , జులై 23:బోనాల ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకునేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ నెల 25న సికింద్రాబాద్ బోనాల సందర్భంగా శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు రానున్నందున పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

దర్శనం సమయంలో తోపులాటకు ఆస్కారం లేకుండా బారికేడ్లు ఏర్పాటుతోపాటు వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. భద్రతను పర్యవేక్షించేందుకు పోలీసుశాఖ అదనపు పోలీసు సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. మంత్రి వెంట జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి, కార్పొరేటర్ సుచిత్ర, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, నార్త్ జోన్ డీసీపీ కమలేశ్వర్, ఏసీపీ రమేష్, వినోద్ కుమార్, సీఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయొచ్చు : జీహెచ్ఎంసీ మేయర్

హైదరాబాద్ , జులై 23: సమస్యలపై ప్రజలు తనకు కూడా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో వరద బాధితుల సహాయార్థం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను ఇవాళ ఆమె పరిశీలించారు. అనంతరం మీడియాతో మేయర్ మాట్లాడారు. జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ నంబర్ (040 23111-1111)కు 295 ఫోన్ కాల్స్ వచ్చినట్లు తెలిపారు. డయల్ 100, మై జీహెచ్ఎంసీ యాప్ ద్వారా కూడా సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని మేయర్ పేర్కొన్నారు. వరద నీటి నిల్వపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చినట్లు వెల్లడించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు.

తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బండా శ్రీనివాస్

హైదరాబాద్ , జులై 23: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ (ఎస్సీ కార్పోరేషన్) చైర్మన్గా బండా శ్రీనివాస్‌ను సీఎం కేసీఆర్ నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన శ్రీనివాస్(ఎస్సీ మాదిగ), విద్యార్థి నాయకుని దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో పలు హోదాల్లో పనిచేసి ఆ పార్టీ విద్యార్థి విభాగం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. హాకీ ప్లేయర్‌గా రాణించిన శ్రీనివాస్ హుజూరాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ గానూ, జిల్లా టెలికాం బోర్డు మెంబర్ గానూ బండా శ్రీనివాస్ పనిచేశారు. హుజూరాబాద్ టౌన్ నుంచి ఎంపీటీసీగా రెండుసార్లు ఎన్నికయ్యారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాటి ఉద్యమ సారథి, సీఎం కేసీఆర్ ప్రారంభించిన టీఆర్ఎస్ పార్టీలో 2001లోనే చేరి కేసీఆర్ ఆదేశాల మేరకు స్వరాష్ట్ర ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. టీఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ మండలాధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పలు హోదాల్లో పని చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి పిలుపుకు స్పందించి పార్టీ కార్యక్రమాల్లో, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో శ్రీనివాస్ పాల్గొంటున్నారు.

ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీ ప్రారంభం

టోక్యో, జులై 23:: మెగా స్పోర్టింగ్ ఈవెంట్ ఒలింపిక్స్ ప్రారంభమయ్యాయి. జపాన్ రాజధాని టోక్యో ఆతిథ్యమిస్తున్న 32వ ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీ మొదలైంది. జపాన్ చక్రవర్తి నరుహిటో ఈ గేమ్స్‌ను ప్రారంభించారు. ప్రతిసారీ ఎంతో అంగరంగ వైభవంగా జరిగే వేడుకలను ఈసారి ప్రేక్షకులు లేకుండానే సింపుల్‌గా నిర్వహిస్తున్నారు. టీమ్స్ పరేడ్‌లో పాల్గొనే అథ్లెట్ల సంఖ్యను కూడా ఈసారి పరిమితం చేశారు.

ఇండియా తరఫున కేవలం 19 మంది అథ్లెట్లు, ఆరుగురు అధికారులు మాత్రమే పాల్గొంటున్నారు.

ఈ గేమ్స్‌లో ఇప్పటి వరకూ అత్యధికంగా భారత్ నుంచి 127 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. మొత్తంగా ఆగస్టు 8 వరకు జరిగే ఒలింపిక్స్‌లో 11,500 మంది అథ్లెట్లు తలపడనున్నారు. 42 వేదికల్లో జరిగే విశ్వక్రీడల్లో 205 దేశాలతో పాటు ఓ శరణార్థి జట్టు కూడా పాల్గొననుంది. ఈ ఓపెనింగ్ వేడుకలకు హాజరైన అతిథుల్లో అమెరికా ఫస్ట్ లేడీ జిల్ బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ఉన్నారు.

127 మంది అథ్లెట్ల బృందంతో ఇండియా వెళ్లినా.. ఓపెనింగ్ సెర్మనీలో మాత్రం వారి సంఖ్య 19కే పరిమితమైంది. ఒలింపిక్స్ చరిత్రలో కేవలం రెండోసారి మాత్రమే ఓ ఒలింపిక్ శరణార్థి టీమ్ పరేడ్‌లో పాల్గొన్నది.

ఓపెనింగ్ సెర్మనీ పరేడ్‌లో పాల్గొన్న ఇండియన్ అథ్లెట్లు

ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీలో భాగంగా అందులో పాల్గొనే అన్ని దేశాల అథ్లెట్లు పరేడ్ నిర్వహించడం ఆనవాయితీ. ఈ పరేడ్‌లో ప్రాచీన, ఆధునిక ఒలింపిక్స్ జన్మస్థలమైన గ్రీస్ టీమ్ అందరి కంటే ముందు ఉంటుంది. ఈసారి కూడా గ్రీస్ టీమ్ తరఫున షూటింగ్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లో పాల్గొంటున్న అనా కొరకాకి, ఎలిఫ్ తోరియోస్ పెట్రోనియాస్ గ్రీస్ జాతీయ పతాకాన్ని పట్టుకొని ముందు నడిచారు.

జపాన్ భాషా ప్రకారం ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో టీమ్స్ పరేడ్‌లో పాల్గొన్నాయి. ఇండియన్ టీమ్ తరఫున మొత్తం 19 మంది అథ్లెట్లు, ఆరుగురు అధికారులు ఈ పరేడ్‌లో పాలుపంచుకున్నారు.

ఆరుసార్లు వరల్డ్ చాంపియన్ అయిన బాక్సర్ మేరీ కోమ్, హాకీ టీమ్ కెప్టెన్ మన్‌ప్రీత్ సింగ్ త్రివర్ణ పతాకంతో ముందు నడిచారు. ఎన్నడూలేని విధంగా ఈసారి

నా జన్మదిన వేడుకలకు హైదరాబాద్‌కు రావొద్దు.. కేటీఆర్ విజ్ఞప్తి

హైదరాబాద్ , జులై 23:తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు ఎవరూ హైదరాబాద్ రావొద్దని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. పార్టీ శ్రేణులకు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు.. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు.మరో రెండు మూడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులంతా క్షేత్రస్థాయిలోనే ప్రజలకు అందుబాటులో ఉండాలని, అవసరమైన చోట సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో, రేపు తాను ఎవరిని కలవడం లేదని కేటీఆర్ తెలిపారు. తమకు తోచిన విధంగా ఎవరికి వారు ఇతరులకు సహాయం చేస్తూ.. ముక్కోటి వృక్షార్చనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన బర్త్‌డే సందర్భంగా వికలాంగులకు ఇవ్వనున్న ద్విచక్రవాహనాల కార్యక్రమాన్ని వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత నిర్వహిస్తారని ఆయన కార్యాలయం తెలిపింది. ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా అనేక విజ్ఞప్తులు మంత్రి కేటీఆర్‌కు వస్తున్నాయని వాటన్నింటిని తమ కార్యాలయం క్రోడీకరించి, ఒక ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఈ వాహనాలను అందజేస్తామని అని తెలిపింది.

కొండచరియలు విరిగిపడి 36 మంది మృతి

ముంబయి, జులై 23:మహారాష్ట్రను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు కరోనా మహమ్మారితో విలవిలలాడిన మహారాష్ట్ర ప్రజలు ఇప్పుడు వర్షాలు, వరదలతో అవస్థలు పడుతున్నారు. మహారాష్ట్రలో 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వర్షాలు ఇప్పుడు కురుస్తున్నాయి. దీంతో ఎక్కడికక్కడ ప్రజా జీవనం స్తంభించిపోయింది. మహారాష్ట్రల్లో కొండచరియలు విరిగిపడి దాదాపు 60 మంది చనిపోయారు. పదుల సంఖ్యల్లో రాతి శిథిలాల కింద చిక్కుకుపోయారు. కొంకణ్ లోని రాయగడ్ జిల్లా తలాయి గ్రామంలో కొండచరియలు ఇళ్లపై పడ్డాయి. ఈ ఘటనలో 36 మంది చనిపోయారు. ఒకేచోట 32 మంది మృతదేహాలను వెలికితీశారు. మరో చోట నుంచి మరో 4 మృతదేహాలను తీశారు. వేలాది మంది వరదలు, కొండచరియలలో చిక్కుకున్నారు.

ముంబై నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయ్‌గడ్‌లోని వరద బాధిత ప్రాంతాల నుండి ప్రజలను తరలించడానికి హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు. సతారా జిల్లాలోని మిర్గావ్ లో మరో 12 మంది బలయ్యారు. సతారాలోని అంబేగార్ లోనూ ఇలాంటి ఘటనే జరగడంతో పదుల సంఖ్యలో రాళ్ల కింద చిక్కుకున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముంబైలో భారీ వర్షానికి ఇల్లు కూలి నలుగురు వ్యక్తులు చనిపోయారు. రత్నగిరి జిల్లాలోని చిప్లున్ లో వరద తాకిడికి కాలనీల్లో 12 అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తోంది. కరెంట్, మంచినీళ్ల సరఫరా నిలిచిపోయింది. అక్కడ చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు భారీ వర్షాల తాజా పరిస్థితిపై అధికారులతో సీఎం ఉద్ధవ్ ఠాక్రే ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

నగరంలో ఆది, సోమవారాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ , జులై 23: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం, సోమవారం ఆలయ పరిసర ప్రాంతాల్లో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. జూలై 25న తెల్లవారుజామున 4 గంటల నుండి పూజ ముగిసే వరకు పొగాకు బజార్ హిల్ స్ట్రీట్, జనరల్ బజార్ నుండి మహంకాళి ఆలయానికి వెళ్లే రహదారిలో అన్ని వాహనాల రాకపోకలను నిషేధించారు. బాటా క్రాస్ రోడ్ నుండి ప్రారంభమయ్యే సుభాష్ రోడ్ నుండి రామ్‌గోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ వరకు హవానాల రాకపోకలను నిషేధించారు. అదేవిధంగా అదవయ్య క్రాస్ రోడ్ నుండి మహంకాళి ఆలయానికి వెళ్ళే రహదారి, జనరల్ బజార్ నుండి ఆలయానికి వెళ్ళే రహదారిలో అన్ని వాహనాల రాకపోకలను నిషేధించారు.

ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి : మంత్రి సత్యవతి

మహబూబ్‌నగర్, జులై 23:మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో.. ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు.

శుక్రవారం ఉదయం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో వర్షాలపై సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్, కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా అటవీశాఖ అధికారి రవి కిరణ్, ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి, ఆర్డీవో కొమురయ్యతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ఈ నెల రోజుల కాలంలోనే 50 శాతం అధికంగా వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. వర్షాల వల్ల చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో అక్కడక్కడ రహదారులు దెబ్బతిన్నాయి. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొన్ని చెరువులు, కుంటలు, వాగుల వద్ద బలహీనంగా ఉన్న కట్టలు తెగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేపు మంత్రి కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు.

నిర్మల్ పట్టణంలో పర్యటించిన ఐజీ నాగిరెడ్డి

నిర్మల్, జులై 23:: జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో నార్త్ జోన్ ఐజీ వై.నాగిరెడ్డి పర్యటించారు. నిర్మల్ పట్టణం జీయన్ఆర్ కాలనీలో వరద ప్రభావిత ప్రాంతంలో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు భయపడొద్దని భరోసానిచ్చారు. భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం వివరాలను, సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకొని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

ఎక్కడైనా వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన, వరద నీరు ఉఉధృతంగా ప్రవహించినా అట్టి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారులకుగాని డయల్ 10కు గాని ఫిర్యాదు చేయాలన్నారు.

ఐజీ వెంట జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారుఖి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు ఎస్పీ రాంరెడ్డి, డీఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు ఉన్నారు.

సోనూసూద్ ఆక్సిజన్ ప్లాంట్‌ను ప్రారంభించిన దివ్యాంగురాలు నాగలక్ష్మి

అమరావతి, జులై 23:: సినీ నటుడు సోనూసూద్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ఈరోజు ప్రారంభమైంది. నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని జిల్లా వైద్యశాల లో ఈ ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.

కోటి యాభై లక్షల రూపాయల నిధులతో తన సొంత పౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ఉత్పత్తి యంత్రాన్ని జిల్లాకు చెందిన దివ్యాంగురాలు నాగలక్ష్మి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జిల్లా కలెక్టర్ చక్రధర బాబు,జిల్లా జాయింట్ కలెక్టర్ స్థానిక ఆర్డీవో ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ ద్వారా సోనూసూద్ ఇక్కడి అధికారులతో మాట్లాడారు.

హైదరాబాద్ వర్సిటీ వీసీగా డా.బీజే రావు నియామకం

హైదరాబాద్ , జులై 23:దేశవ్యాప్తంగా ఉన్న 12 సెంట్రల్ యూనివర్సిటీలకు నూతన వీసీల నియామకానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కొవింద్ ఆమోదముద్ర వేశారు. ఈ 12 వర్సిటీల వీసీల నియామకంతో మొత్తం 22 సెంట్రల్ వర్సిటీల్లో వైస్ ఛాన్సలర్స్ పోస్టులు భర్తీ అయ్యాయి.

చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ 12 యూనివర్సిటీలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన వీసీలను నియమిస్తూ ఉత్వర్వులు వెలువడ్డాయి.

ఈ క్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీగా డా.బీజే రావు నియమితులయ్యారు.

ఆయా వర్సిటీలకు వీసీలుగా నియమితులైన వారి వివరాలిలా ఉన్నాయి.

కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ – భట్టు సత్యనారాయణ (ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్. వర్సిటీలో కెమిస్ట్రీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో 31కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురితమయ్యాయి.)

హర్యానా సెంట్రల్ యూనివర్శిటీ –తంకేశ్వర్ కుమార్

హిమాచల్ ప్రదేశ్ సెంట్రల్ యూనివర్శిటీ – సత్ ప్రకాష్ బన్సాల్

జమ్మూ సెంట్రల్ యూనివర్శిటీ –సంజీవ్ జైన్

జార్ఖండ్ సెంట్రల్ యూనివర్శిటీ – క్షితి భూషణ్ దాస్

తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ – ముత్తుకలింగన్ కృష్ణన్

సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ సౌత్ బిహార్ – కామేశ్వర్ నాథ్ సింగ్

నార్త్–ఈస్ట్రన్ హిల్ యూనివర్సిట– ప్రభా శంకర్ శుక్లా

గురు ఘాసీదాస్ – అలోక్ కుమార్ చక్రవాల్

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ విశ్వవిద్యాలయం (మను) – సయ్యద్ ఐనుల్ హసన్

మణిపూర్ విశ్వవిద్యాలయం ? ఎన్. లోకేందర్ సింగ్

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

తే॥ సైతానుల మధ్యన- కుల
వైరములనాటు కొరకు పద్మమ్ములలో
కైతల వెలయించిన- నవ
వైతాళికుడైన "జాషువా"ను వలంతునో !!

(జులై 24 గురం జాషువా పుణ్యతిథి...) –రాధశ్రీ

సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

'అప్‌డేట్' కానపుడు 'అవుట్‌డేట్' కావలసిందే?!

నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ కృత్రిమ మేధ ఈ-యుగం వరకు గత 2.6 మిలియన్ ఏండ్లుగా మానవాళి జీవన పరిణామక్రమంలో పలు విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. లాండ్‌లైన్ ఫోన్ కూడా లేని గ్రామాల్లో నేడు స్మార్ట్ ఫోన్ అరచేతిలో వైకుంఠాన్ని చూపుతోంది. అంతర్జాల విజ్ఞాన గని తవ్వకాల్లో అనంత జ్ఞాన సంపదలు బయట పడుతున్నాయి. పాత చదువులకు తిలోదకాలు పలుకుతూ నూతన శాస్త్రసాంకేతిక విద్య రాజ్యమేలుతోంది. సాధారణ ఉద్యోగాలను తోసుకుంటూ 'సాఫ్ట్‌వేర్ బూమ్' వెల్లివిరుస్తున్నది. సరిహద్దులు చెరిగిపోయి వసుధైక కుటుంబం వెలసింది. ప్రపంచమే కుగ్రామం అయ్యింది. నేటి శాస్త్రసాంకేతిక విప్లవంతో ఉద్భవించిన కృత్రిమ మేధ (ఆర్టిఫీషిల్ ఇంటెలిజెన్స్, ఏఐ), రోబోటిక్స్ రంగాలు 2030 నాటికి 800 మిలియన్ల ఉద్యోగాలను మింగేయవచ్చని, ఈ మార్పుకు అనుగుణంగా నేటి రేపటి యువత మానసికంగా సిద్ధంగా ఉంటూ, భవిష్యత్తు కోరుకునే నైపుణ్యాలను అంచనా వేస్తూ ముందుచూపును ప్రదర్శించాలని నిపుణులు సూచిస్తున్నారు. రేపటి ప్రగతిరథానికి ఇంధనంగా మారనున్న కృత్రిమ మేధ, రోబోటిక్స్ విభాగాల్లో యువతీయువకులు నిష్ణాతులు కావలసిన అత్యవసర పరిస్థితులు రానున్నాయని హెచ్చరిస్తున్నారు. వేగవంతంగా మారుతున్న సాంకేతికతతో నేటి నైపుణ్యాలు రేపటికి అవుట్‌డేట్ అవుతున్నాయని, ప్రతి ఒక్కరు తమ తమ రంగాల్లో అనునిత్యం అప్‌డేట్ కావలసిన అగత్యం ఏర్పడిందని తెలుసుకోవాలి. నిత్యం 'అప్‌డేట్' కానపుడు రేపటికి 'అవుట్‌డేట్' అవుతామని మరువరాదు. నేటి యువత సాంప్రదాయ ఆలోచనల పరిధిని దాటి, సృజనశీలతలను ప్రదర్శిస్తూ తమ బంగారు భవితకు పునాదులు వేసుకోవాలి. నేటి బాలబాలికలు, యువతీయువకులలో రావలసిన సాంకేతిక నైపుణ్య మార్పుల కలలను సాకారం చేయడానికి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు తమ తమ బాధ్యతలను నిర్వహించాలి. గణిత వైజ్ఞానిక శాస్త్రాల పరిధిని దాటుతూ శాస్త్ర విజ్ఞానానికి సాంకేతిక నైపుణ్యాలను అద్దుతూ కావలసిన సాఫ్ట్, హార్డ్ స్కిల్స్‌ను యువతకు బోధించాల్సిన అత్యవసర పరిస్థితులు వచ్చాయి. భవిష్యత్ తరాలకు కావలసిన అన్వేషనాత్మక విద్య, సమస్యా పరిష్కార నిపుణత, అనుసంధాన నేర్పు, భవిష్యత్ మార్పులకు సంసిద్ధత, సంక్లిష్టమైన ఆలోచనాతత్వం (క్రిటికల్ థింకింగ్), నిర్ణయాలు తీసుకునే చొరవ, టీమ్ వర్క్, మానవీయ విలువలు, విశ్లేషణాత్మక ఆలోచనలు, ఒత్తిడి నిర్వహణ, ఎమోషనల్ ఇంటెలిజన్స్, ప్రోఆక్టివ్ లెర్నింగ్, సామాజిక అవగాహన, గరిష్టంగా టెక్నాలజీ వాడకం లాంటి 21వ శతాబ్ద నవ్య నైపుణ్యాల అవసరం కనీస అర్హత కావాలని 'వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్' సూచిస్తున్నది.

నేటి విద్యా ప్రణాళికలో 1833 నాటి 'లార్డ్ మెక్కాలే విద్యావిధానం' ప్రాధాన్యతను కోల్పోయింది. నాటి భారత పారిశ్రామిక విప్లవంలో ఆదేశాలను ఆచరణలో పెట్టడానికి 'బాబూస్ (క్లర్కులు)'ను తయారు చేయడానికి మాత్రమే ఆ విద్యావిధానం వినియోగించబడింది. భారతీయుల ఆలోచనలకు తావివ్వకుండా, చెప్పింది చేయగలిగే మానవ యంత్రాలను తయారు చేయడమే లక్ష్యంగా వలసపాలకుల విద్యాప్రణాళికలు అమలు చేయబడ్డాయి. పనిని ఎలా, ఎందుకు, ఎప్పుడు చేయాలనే ఆలోచనలుగల నాయకులను తయారు చేయడానికి బదులు, పనిని ఎలా 'మేనేజ్' చేయాలో మాత్రమే తెలిసిన 'మేనేజర్ల'ను తయారు చేయడానికి నాటి విద్యావిధానం ఉపయోగపడింది. బట్టీ పట్టే చదువులు, ర్యాంకులు, మార్కులు పొందే విద్యకు బదులుగా బాధ్యతగల నైపుణ్య సంపదగల దేశ పౌరులను తయారు చేసే అనువర్తిత విద్యా విధానం తక్షణ అవసరం అవుతున్నది. పుస్తకంలోని పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్న, జవాబు పరీక్షా విధానానికి బదులు సృజనశీల, వినూత్న ఆలోచనలు చిగురించే ప్రశ్నలతో కూడిన పరీక్షావిధానం రావాలి. విద్యార్థుల జ్ఞాపకశక్తితో పాటు సృజనశీలత, వినూత్న ఆలోచనలను పరీక్షించే విద్యా విధానం రావాలి. పిల్లల్లో జిజ్ఞాసను పెంపొందిస్తూ, ఒరిజినల్ థింకింగ్‌ను ప్రోత్సహించే నైపుణ్య చదువులు కావాలి. నేటి చదువులతో పాటు పదేళ్ళ ముందుకు ఆలోచిస్తూ, రాబోయే తరపు స్కిల్స్‌ను బోధించగల విద్యావిధానాన్ని ఆహ్వానించాలి. స్వీయ కేంద్రీకృత (సెల్ఫ్ సెంటర్డ్) సాంఘిక వ్యవస్థ నుంచి జట్టులో అమూల్య సభ్యుడిగా సమన్వయ సహకారాలతో (టీమ్ స్పిరిట్) విధులను నిర్వహించగలగాలి. పిల్లల పెంపకంలో తల్లితండ్రులు నూతన ఒరవడిని చూపాలి. నవ్య మార్గాన నడిచే తత్వాన్ని నూరి పోయాలి. పది మందిలో ఉంటూనే తన విలక్షణ ప్రత్యేకతలను నిలుపుకోనుటకు చేయూత ఇవ్వాలి. న్యూ-ఏజ్ స్కిల్స్ పరిచయం చేయడం, ఓటమిని తట్టుకునే యుక్తులను నేర్పడం, విజయం అంతమే లేని ప్రయాణమని అవగాహన పరచడం, వ్యక్తిత్వ వికాస ప్రాధాన్యతను తెలపడం లాంటి నూతన బాధ్యతలను అధ్యాపకులు బోధించడం తప్పనిసరి అయ్యింది. ఓటమిని చవిచూసిన వారే గెలుపును ఆస్వాదించగలరు. నూతన విద్యావిధానంలో 'ఎడ్యుటేయిన్‌మెంట్ (ఎడ్యుకేషన్ ప్లస్ ఎంటర్‌టేయిన్‌మెంట్, వినోద పద్ధతిలో విద్యా బోధన)' ప్రక్రియలతో విద్యా బోధన పద్ధతులను ప్రవేశపెట్టాలి. విద్యార్థుల బహుముఖీన ప్రతిభ చిగురించేలా ఆధునిక చదువులు సాగాలి. చదువులు జీతం ప్యాకేజీ కోసమే కాదని, జీవితాన్ని ఆసాంతం ఆస్వాదించటానికని, 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'ను తప్పనిసరిగా నేర్పాలి. నేటి విద్యా విధానంలో లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌తో పాటు క్రిటికల్ థింకింగ్ పెంపొందేలా ప్రయోగాలతో కూడిన పాఠ్యాంశాలను బోధించాలి. మన పిల్లలు జీతాన్ని సంపాదించే మర మనుషులు (రోబోలు) కాదని, జీవించే కళను సంపూర్ణంగా నేర్చుకున్న బాధ్యతగల సున్నిత, ఆకర్షణీయ మనసులు కలిగిన సత్‌పౌరులని రుజువు చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అందరికీ సమాన విద్య అవకాశాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు

న్యూఢిల్లీ, జులై 23:6 నుంచి 14 ఏళ్ల వయస్సున్న ప్రతి చిన్నారికి సమీప పాఠశాలలో ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలని "చిన్నారులకు ఉచిత, నిర్బంధ విద్య హక్కు చట్టం (ఆర్‌టీఈ) - 2009" ప్రభుత్వాన్ని నిర్దేశిస్తోంది. కరోనా సమయంలో పిల్లలందరి చెంతకు విద్యను చేర్చేందుకు కేంద్ర విద్యాశాఖ వివిధ చర్యలు తీసుకుంది. వారి ప్రాంతం లేదా ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా, ఎస్సీ/ఎస్టీలతో సహా ప్రతి వర్గానికి చెందిన విద్యార్థులకు ఈ చర్యలు అందుబాటులోకి వచ్చాయి.

విద్యను బహుళ విధానాల్లో అందుబాటులోకి తెచ్చేందుకు, డిజిటల్/ఆన్‌లైన్/ఆన్ ఎయిర్ విద్యకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఏకీకృతం చేసే లక్ష్యంతో 'పీఎమ్‌ఈవిద్య' పేరిట సమగ్ర విధానాన్ని ప్రారంభించాం. దీక్ష (ఆన్‌లైన్), స్వయం (ఆన్‌లైన్), స్వయంప్రభ (టీవీ), దూరదర్శన్, ఎయిర్ నెట్‌వర్కులు సహా ఇతర టీవీ ఛానెళ్ల ద్వారా బహుళ పద్ధతుల్లో విద్యను పొందేందుకు అన్ని రకాల డిజిటల్ విధానాలు ఈ కార్యక్రమం ద్వారా అందుబాటులోకి వచ్చాయి. ఇంకా, వివిధ పద్ధతుల ద్వారా నిరంతర విద్యను కొనసాగించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 'ప్రగ్యత' మార్గదర్శకాలను మంత్రిత్వ శాఖ జారీ చేసింది. ఇంటర్‌నెట్ అనుసంధానం లేని లేదా తక్కువ బ్యాండ్‌విడ్త్‌తో ఇంటర్‌నెట్ అందుబాటులో లేని పరిస్థితులుంటే, ఇంటర్నెట్‌పై ఆధారపడని దూరదర్శిని, ఆకాశవాణి వంటి వేదికల ద్వారా ఈ వనరులు అందుబాటులోకి వచ్చాయి. 1 నుంచి 12 తరగతులు చదివే; పరికరాలు ఉన్న, లేని పిల్లలకు విద్యను అందించేందుకు ప్రత్యామ్నాయ విద్యా క్యాలెండర్ రూపొందించాం. వీటితో పాటు; విద్యార్థుల ఇళ్ల వద్దకు అందించిన కమ్యూనిటీ రేడియో, వర్చుషీట్లు ఉ పాఠ్య పుస్తకాలు, చిన్నారుల ఇళ్ల వద్దకు ఉపాధ్యాయులు, కమ్యూనిటీ తరగతులు, టోల్ ఫ్రీ నంబర్లు, శ్రవణ విద్య కోసం ఎస్ఎంఎస్ ఆధారిత అభ్యర్థనలు, ఎడ్యుటైన్మెంట్ కోసం రేడియోల ద్వారా స్థానిక విద్య వంటి వనరులను ఉపయోగించాం. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తీసుకున్న చర్యలు "ఇండియా రిపోర్ట్ డిజిటల్ ఎడ్యుకేషన్ జూన్ 2020"లో ఉన్నాయి. ఈ క్రింది లింక్ ద్వారా ఆ వివరాలు పొందవచ్చు:

ఏపీలో ఆగస్టు 16 నుంచి స్కూళ్లు పున:ప్రారంభం

అమరావతి, జులై 23:ఏపీలో ఆగస్టు 16 నుంచి పాఠశాలలు పున: ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు నాడు-నేడు సమీక్షలో సీఎం జగన్ నిర్ణయం తీసుకోనున్నారు. మొదటి విడత నాడు-నేడు పనులు అదే రోజు ప్రజలకు అంకితం ఇవ్వనున్నారు. అదేవిధంగా నూతన విద్యా విధానంపై సమగ్రంగా అదే రోజు సర్కార్ వివరించనుంది.

అదే రోజు రెండో విడత నాడు-నేడు పనులకు అధికారులు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే నూతన విద్యా విధానంపై సమగ్రంగా అదే రోజు ఏపీ ప్రభుత్వం వివరించనుంది. విద్యార్థులకు విద్యా కానుక కిట్లు కూడా వచ్చే నెల 16 నుంచి విద్యాశాఖ అందజేయనుంది. అయితే పాఠశాలల పున : ప్రారంభం నేపథ్యంలో అన్ని కరోనా మహమ్మారి నియమ నిబంధనాలు పాటించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. మాస్కులు ధరించి భౌతికదూరం పాటించాలని సీఎం జగన్ సూచించారు.

దోమలను తరమికొట్టేందుకు పొగ వేస్తే..మనిషి ప్రాణంపోయింది..

చెన్నై, జూన్ 22:చెన్నైలోని తిరువళ్లువర్ లో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో దోమలను తరిమికొట్టేందుకు ఏర్పాటు చేసిన పొగ వల్ల మనిషి మృతి చెందాడు. తిరువళ్లువర్ ప్రాంతానికి చెందిన చొక్కలింగం (53) ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఇంట్లో దోమలు ఎక్కువగా ఉండటంతో ఆయన భార్య పుష్పలక్ష్మి ప్లేట్ లో బొగ్గులు ఉంచి దానిలో నూనె పోసి నిప్పు పెట్టారు. ఆ తర్వాత ఏసీ ఆన్ చేసుకుని కుటుంబసభ్యులు నిద్రపోయారు. అయితే బయటకు వెళ్లే దారిలేక పొగ గది అంతా వ్యాపించింది. ఆ పొగ వల్ల వారందరూ నిద్రలోనే స్పృహ కోల్పోయారు. తెల్లవారిన తర్వాత వారు ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో స్థానికులు తలుపులు తట్టారు. అయితే లోపల నుంచి స్పందన రాకపోవడంతో? తలుపు బద్దలుకొట్టుకుని లోపలకు వెళ్లారు. అప్పటికే పుష్పలక్ష్మి ప్రాణాలు కోల్పోయింది. మిగిలిన ముగ్గురు అపస్మారక స్థితిలో ఉన్నారు. దీంతో, వారిని వెంటనే చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

కేంద్ర పాలిత ప్రాంతం అయిన లద్దాఖ్‌కు ఒక ఇంటిగ్రేటెడ్ మల్టీ-పర్పస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడానికి ఆమోదం

న్యూఢిల్లీ, జులై 23:కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ లో ఒక ఇంటిగ్రేటెడ్ మల్టి-పర్పస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది.కార్పొరేషన్ కోసం 1,44,200 రూపాయలు - 2,18,200 రూపాయల స్థాయి పే స్కేలు తో మేనేజింగ్ డైరెక్టర్ పదవి ని ఏర్పాటు చేయడానికి కూడా మంత్రిమండలి ఆమోదాన్ని తెలిపింది.

కార్పొరేషన్ అధీకృత వాటా మూలధనం 25 కోట్ల రూపాయలు గా, పునరావృత్తమయ్యే వ్యయం ప్రతి సంవత్సరాని కి దాదాపుగా 2.42 కోట్ల రూపాయలు గా ఉంటుంది. ఇది కొత్త గా ఏర్పాటు అవుతున్నటువంటి సంస్థ. ప్రస్తుతాని కి కొత్త గా ఏర్పాటైన కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ లో ఈ తరహా సంస్థ ఏదీ లేదు. ఈ కార్పొరేషన్ వివిధ రకాల అభివృద్ధి కార్యకలాపాల ను చేపట్టనున్న కారణం గా ఈ ఆమోదం ఉద్యోగ కల్పన కు బాట ను పరచనుంది. ఈ కార్పొరేషన్ పరిశ్రమ, పర్యటన, రవాణా, రంగాల లోనే కాకుండా స్థానిక ఉత్పత్తులు, హస్తకళ వస్తువుల మార్కెటింగు కు కూడాను కృషి చేయనున్నది. ఈ కార్పొరేషన్ లద్దాఖ్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కి పాటుపడే ఒక ప్రధానమైన నిర్మాణ ఏజెన్సీ గా సైతం పని చేస్తుంది.

ఈ కార్పొరేషన్ స్థాపన కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ లో సమ్మిళితమైనటువంటి, ఏకీకృతమైనటువంటి అభివృద్ధి కి దారి తీయనుంది. అదే జరిగితే గనుక దాని ద్వారా యావత్తు లద్దాఖ్ ప్రాంతం లో జనాభా సామాజిక-ఆర్థిక అభివృద్ధి కి పూచీ లభించినట్లు అవుతుంది.

అభివృద్ధి తాలూకు ప్రభావం అనేక విధాలు గా ఉండబోతోంది. రానున్న కాలం లో మానవ వనరుల ఇతోధిక అభివృద్ధి కి, మానవ వనరుల ఉత్తమ వినియోగాని కి ఇది దోహదం చేయనుంది. ఇది వస్తువులు, సేవ ల దేశీయ ఉత్పత్తి ని పెంచగలదు. ఆ వస్తువులు, సేవల సరఫరా సాఫీ గా సాగేందుకు కూడా మార్గాన్ని సుగమం చేయగలదు. ఈ విధం గా, ఈ ఆమోదం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేయడం లో సాయపడనుంది.

పూర్వరంగం:

జమ్ము- కశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2019 కి అనుగుణం గా ఇదివరకటి జమ్ము- కశ్మీర్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరణ చేసిన ఫలితం గా 2019 అక్టోబరు 31న కేంద్రపాలిత లద్దాఖ్ ప్రాంతం (చట్ట సభ లేకుండా) ఉనికి లోకి వచ్చింది.

ఇదివరకటి జమ్ము- కశ్మీర్ రాష్ట్రాని కి చెందిన ఆస్తుల ను, అప్పుల ను కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ము, కశ్మీర్ మరియు లద్దాఖ్ ల మధ్య పంపకం చేసే విషయం లో సిఫారసు లు ఇవ్వడానికి గాను జమ్ము- కశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2019 లోని సెక్షన్ 85 ప్రకారం ఒక సలహా సంఘాన్ని నియమించడమైంది. ఆ కమిటీ ఇతర అంశాల తో పాటుగా అండమాన్, నికోబార్ ఐలండ్స్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎఎన్ఐఐడిసిఒ) తరహా లో ఒక ఇంటిగ్రేటెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేయాలని, లద్దాఖ్ నిర్దిష్ట అవసరాల కు అనుగుణం గా వివిధ అభివృద్ధి కార్యకలాపాల ను చేపట్టాలన్న ఒక సముచితమైన ఆదేశం తో కార్పొరేషన్ ను స్థాపించాలని సిఫారసు చేసింది.

తదనుగుణం గా, కేంద్ర పాలిత లద్దాఖ్ ప్రాంతం అటువంటి ఒక కార్పొరేషన్ ను నెలకొల్పవలసింది గా ఒక ప్రతిపాదన ను ఈ మంత్రిత్వ శాఖ కు పంపించింది. ఈ ప్రతిపాదన నే ఆర్థిక మంత్రిత్వ శాఖ కు చెందిన కమిటీ ఆన్ ఎస్టాబ్లిష్ మెంట్ ఎక్స్ పెండిచర్ (సిఇఇ) కూడా 2021 ఏప్రిల్ లో సిఫారసు చేసింది.

స్పెశాలిటి స్టీల్ కోసం ఉత్పత్తితో ముడిపెట్టిన ప్రోత్సాహకం (పిఎల్ఐ) పథకానికి ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రిమండలి

న్యూఢిల్లీ, జులై 23:స్పెశాలిటీ స్టీల్ కోసం ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న సమావేశమైన కేంద్ర మంత్రి మండలి ఆవోదాన్ని తెలిపింది. ఈ పథకం కాలపరిమితి 2023-24 నుంచి అయిదు సంవత్సరాల పాటు 2027-28 వరకు ఉంటుంది.

బడ్జెటు లో నుంచి 6322 కోట్ల రూపాయల ను ఖర్చు చేస్తూ అమలుపరచే ఈ పథకం ఇంచుమించు 40,000 కోట్ల రూపాయల పెట్టుబడిని తీసుకు వస్తుందని, 25 ఎమ్‌టి స్పెశాలిటీ స్టీల్ సామర్థ్యాన్ని అదనం గా జతపరుస్తుందని అంచనా వేయడమైంది. ఈ పథకం తో దాదాపు 5,25,000 మంది కి ఉపాధి దొరుకుతుంది. వీటి లో 68,000 ఉద్యోగాలు ప్రత్యక్ష ప్రాతిపదిక న ఉంటాయి.

లో 2020-21 లో ఉత్పత్తి అయిన 102 మిలియన్ టన్నుల ఉక్కు లో విలువ ను జోడించిన ఉక్కు/స్పెశలిటి ఉక్కు కేవలం 18 మిలియన్ టన్నులు గా ఉన్న కారణం గా స్పెశలిటి స్టీలు ను లక్ష్య సెగ్మెంట్ గా ఎంపిక చేయడమైంది. దీనికి అదనం గా, అదే సంవత్సరం లో 6.7 మిలియన్ టన్నుల దిగుమతులు చోటు చేసుకోగా, సుమారు 4 మిలియన్ టన్నుల దిగుమతులు ఒక్క స్పెశాలిటీ స్టీల్ వే ఉన్నాయి. ఫలితం గా దాదాపు 30,000 కోట్ల రూపాయల వరకు విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు పెట్టవలసి వచ్చింది. స్పెశలిటి స్టీల్ ఉత్పత్తి చేయడం లో ఆత్మనిర్భర్ గా రూపొందితే స్టీల్ వేల్యూ చైన్ లో తన స్థానాన్ని మెరుగు పరచుకొని, కొరియా, జపాన్ వంటి అధునాతన ఉక్కు తయారీ దేశాల సరన స నిలువగలుగుతుంది.

2026-27 ఆఖరు కల్లా స్పెశలిటి ఉక్కు ఉత్పత్తి 42 మిలియన్ టన్నుల కు చేరుతుందని ఒక అంచనా. దీనితో సుమారు 2.5 లక్షల కోట్ల విలువైన స్పెశలిటి స్టీల్ ను దేశం లో ఉత్పత్తి చేయడం, వినియోగించడం జరగవచ్చు. అదే జరగని పక్షం లో దిగుమతి చేసుకోవలసి వస్తుంది. అదే మాదిరి గా, వర్తమానం లో 1.7 మిలియన్ టన్నులు గా ఉంటున్న స్పెశలిటి స్టీల్ ఎగుమతులు కాస్తా ఇంచుమించు 5.5 మిలియన్ టన్నులు గా నమోదు కావచ్చు. దీనితో 33,000 కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం చేజిక్కుతుంది.

ఈ పథకం తాలూకు ప్రయోజనం అటు పెద్ద పాత్రదారుల తో పాటు అంటే ఏకీకృత ఉక్కు ప్లాంటుల తో పాటు చిన్న తరహా పాత్రదారుల కు (సెకండరీ స్టీల్ ప్లేయర్స్) కు కూడా అందనుంది.

స్పెశాలిటీ స్టీల్ అనేది విలువ ను జోడించిన ఉక్కు. దీని లో సాధారణం గా తయారు చేసే ఫినిష్ డ్ స్టీల్ ను అధిక విలువ ను జత చేసిన ఉక్కు గా మార్చడం కోసం కోటింగు, ప్లేటింగు, హీట్ ట్రీట్‌మెంట్ తదితర పద్ధతుల ద్వారా పోత పోయడం జరుగుతుంది. ఈ రకమైన ఉక్కు ను ఆటోమొబైల్ సెక్టర్, స్పెషలైజ్ డ్ కేపిటల్ గుడ్స్ మొదలైన రంగాల తో పాటు రక్షణ, అంతరిక్షం, విద్యుత్తు రంగాల లో వ్యూహాత్మక వినియోగాని కి వినియోగిస్తారు.

ఈ ఉత్పత్తుల శ్రేణిలో నుంచి , ఈ స్కీము పూర్తి అయిన తరువాత భారతదేశం ఎపిఐ గ్రేడ్ పైపు లు, హెడ్ హార్డెన్డ్ రైల్స్, ఎలక్ట్రికల్ స్టీల్ (ట్రాన్స్ ఫార్మర్ లు మరియు విద్యుత్తు ఉపకరణాల తయారీ లో ఇది అవసరమవుతుంది) వంటి ఉత్పత్తుల ను తయారు చేయడం మొదలు పెట్టేస్తుంది. వీటి ని ప్రస్తుతం చాలా పరిమితమైన పరిమాణం లోనే తయారు చేయడమో/ వీటి తయారీ జోలికి అసలు ఎంత మాత్రం వెళ్ళకపోవడమో జరుగుతున్నది.

ఐ ప్రోత్సాహకాల లో మూడు శ్లాబులు ఉన్నాయి. అతి తక్కువ శ్లాబు 4 శాతం కాగా, అత్యధిక శ్లాబు 12 శాతం గా ఉంటుంది. దీనిని ఎలక్ట్రికల్ స్టీల్ (సిఆర్‌జిఒ) కు కేటాయించడమైంది. స్పెశలిటి స్టీల్ కోసం ఉద్దేశించిన ఐ పథకం మౌలిక ఉక్కు ను దేశం లోపలే 'కరగించి, పోత పోసేందుకు' ఉపయోగించేలా పూచీ పడనుంది. అంటే దీని ద్వారా స్పెశలిటి స్టీల్ ను తయారు చేయడానికి వాడేటటువంటి ముడిపదార్థం (తుది ఉక్కు) ను భారతదేశం లోనే తయారు చేయడం జరుగుతుందన్న మాట. తద్వారా ఈ స్కీము దేశం లోపల ఎండ్ టు ఎండ్ మేన్యుఫాక్చరింగు కు ఈ పథకం అండదండలను అందిస్తుందన్న మాట.

ఈశాన్య ప్రాంతానికి ఆర్థిక పథకాలు, ప్రాజెక్టులు

న్యూఢిల్లీ, జులై 23:2020 సెప్టెంబర్‌లో, 17 అభివృద్ధి నేపథ్య అంశాలపై 17 ఉప బృందాలను నీతి ఆయోగ్ ఏర్పాటు చేసింది. ఈశాన్య ప్రాంతానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై, ముఖ్యంగా విద్య, ఎగుమతులు సహా ఇతర పదహారు నేపథ్య బృందాలపై నీతి ఆయోగ్ ఎలాంటి మధ్యకాలిక మూల్యాంకనం చేయలేదు. కేంద్ర ప్రభుత్వ రంగం, కేంద్ర ప్రాయోజిత పథకాల మూల్యాంకనాన్ని సంబంధిత విభాగాలు లేదా మంత్రిత్వ శాఖలు చేస్తాయి. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఈశాన్య ప్రాంత మండలి అమలు చేసే పథకాలపై మూడో పార్టీ మూల్యాంకనం పూర్తయింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి (2021-22), 10 శాతం జీబీఎస్ కింద, బడ్జెట్ అంచనాల (బీఈ) దశలో 54 మంత్రిత్వ శాఖలు/విభాగాలు ఈశాన్య ప్రాంతానికి రూ.68,020 కోట్లు కేటాయించాయి. 2020-21 ఆర్థిక సంవత్సరంలో, కరోనా ప్రభావంపై పోరాడడానికి, ఆర్థికాభివృద్ధి పునరుద్ధరణ కోసం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన సహా మూడు ఆత్మనిర్భర్ ప్యాకేజీలు సహా ప్రత్యేక ఆర్థిక, సమగ్ర ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆరోగ్య మౌలిక సదుపాయాల పెంపు, మెగా ఇన్వెస్ట్‌మెంట్ టెక్స్‌టైల్స్ పార్కులు, వ్యవసాయ పరపతి, మౌలిక సదుపాయాల నిధి పెంపు, ఎంఎస్ఎంఈ రంగానికి అదనపు బడ్జెట్ కేటాయింపులు వంటివాటిని 2020-21 బడ్జెట్ ప్రకటించింది. ఇంకా, కరోనా రెండో దశలో భారత ఆర్థిక వ్యవస్థకు అండగా నిలిచే 17 అంశాలతో కూడిన రూ.6.29 లక్షల కోట్ల ఉపశమన ప్యాకేజీని ఈ ఏడాది జూన్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రజారోగ్యం బలోపేతం, అభివృద్ధి, ఉపాధికి ప్రేరణనిచ్చే అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. వీటిలో చాలా పథకాలు, విధానాలు ఈశాన్య ప్రాంతానికి కూడా ఉపయోగపడతాయి.

ఈశాన్య ప్రాంతంలో కొవిడ్ పరిస్థితులను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తరచుగా సమీక్షించింది. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖతో కలిసి సమన్వయ చర్యలు తీసుకుంటుంది. ఈశాన్య ప్రాంత ప్రజల ఇబ్బందులు తగ్గించేందుకు, కొవిడ్‌పై పోరాటం కోసం ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ/ఈశాన్య ప్రాంత మండలి రూ.26.09 కోట్ల సంయుక్త నిధిని 8 ఈశాన్య రాష్ట్రాలకు కేటాయించింది. కరోనా కారణంగా స్వస్థలాలకు తిరిగి వచ్చిన ఈశాన్య ప్రాంత వలస కార్మికులకు జీవనోపాధిని కల్పించేందుకు రూ.36.50 కోట్ల విలువైన ప్రాజెక్టులను కూడా ఈశాన్య రాష్ట్రాలకు కేటాయించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయల బలోపేతానికి, ముఖ్యంగా కొవిడ్‌పై పోరాటం కోసం, ఈశాన్య ప్రాంత ప్రత్యేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం కింద రూ.313.98 కోట్ల విలువైన 11 ప్రాజెక్టులను ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ కేటాయించింది. వైద్య పరికరాలు, కరోనా పరీక్షల కేంద్రాలు వంటి సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలతో ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరిపింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా, "భారత కొవిడ్-19 అత్యవసర స్పందన, ఆరోగ్య వ్యవస్థ సంసిద్ధత ప్యాకేజీ"ల కోసం రూ.322.89 కోట్లు ఈశాన్య ప్రాంతానికి విడుదల అయ్యాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో, జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.111.34 కోట్లు ఈశాన్య ప్రాంతానికి అందాయి. ఎస్‌డీఆర్ఎఫ్ కింద అనుమతించిన కొవిడ్ నియంత్రణ చర్యల కోసం, ఎస్‌డీఆర్ఎఫ్ వార్షిక కేటాయింపుల్లో 35 శాతం వరకు ఖర్చు చేసేందుకు 2019-20 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతి లభించింది. 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో ఈ 35 శాతం పరిమితిని 50 శాతానికి పెంచారు.

పంజాబ్ పీసీసీగా బాధ్యతలు చేపట్టిన సిద్ధూ..

న్యూఢిల్లీ, జులై 23:పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ గా మాజీ క్రికెటర్ నమజ్యోత్ సింగ్ సిద్ధూ బాధ్యతలు చేపట్టారు. పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్‌తో రాజీ ఫార్ములా ప్రకారం రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా సిద్ధూ బాధ్యతలు స్వీకరించగా ఈ కార్యక్రమానికి తనకు మద్దతిచ్చే ఎమ్మెల్యేలతో కలిసి కెప్టెన్ సింగ్ హాజరయ్యారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్‌లో విభేదాల పర్వానికి తెరదించాలన్న హైకమాండ్ ప్రయత్నాలు ఫలించాయి. ఈ

జిఇఎం పోర్టల్ల పరిధిలోకి 1.5లక్షల మంది చేనేత కార్మికులు

న్యూఢిల్లీ, జులై 23:కోవిడ్ -19 మహమ్మారి కారణంగా ఎదురైన సవాళ్ళను చేనేత కార్మికులు అధిగమించేందుకు ప్రభుత్వం వారి సంక్షేమం కోసం దిగువన పేర్కొన్న చర్యలు తీసుకుందిః

కోవిడ్ -19 కారణంగా ఎగ్జిబిషన్లు, మేలాలు తదితర సంప్రదాయ మార్కెటింగ్ కార్యక్రమాలను నిర్వహించడం సాధ్యం కానందు, చేనేత ఎగుమతి ప్రోత్సాహక కౌన్సిల్ (హెచ్ఇపిసి) దృశ్య మాధ్యమం ద్వారా అంతర్జాతీయ ప్రదర్శనలను నిర్వహిస్తూ, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌కు, అమ్మకాలకు సౌలభ్యాన్ని కల్పిస్తోంది. దృశ్య మాధ్యమం ద్వారా 2020-2021 సంవత్సరంలో హెచ్ఇపిసి 12 ప్రదర్శనలను నిర్వహించింది. ఈ ప్రదర్శనలు లేదా సంతలు దేశీయ అంతర్జాతీయ వాణిజ్య సంస్థల దృష్టిని చెప్పుకోదగిన రీతిలో ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా, చేనేత పనివారు తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి, అమ్మడానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో 53 దేశీయ మార్కెటింగ్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

వివిధ చేనేత పథకాల కింద చేనేతి పనివారికి అందిస్తున్న ప్రయోజనాలను గురించి చెప్పేందుకు ఆగస్టు - అక్టోబర్ 2020లో వివిధ రాష్ట్రాలలో 534 గ్రామీణ కార్యక్రమాలను/ వేదికలను (చౌపాల్) నిర్వహించడం జరిగింది.

చేనేత, చేతివృత్తి రంగాలకు మద్దతునిచ్చి, చేనేత కార్మికులకు/ చేతిపనివారకు/ ఉత్పత్తిదారులకు విస్తృత మార్కెట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అనేక చర్యలను తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ ఇ-మార్కెట్ (జిఇఎం)పై ఉన్న చేనేతపనివారు/ చేతివృత్తిపనివారిని వివిధ ప్రభుత్వ శాఖలకు, సంస్థలకు తమ ఉత్పత్తులను ప్రత్యక్షంగా అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తూ చర్యలు తీసుకున్నారు. ఇప్పటివరకూ, జిఇఎం పోర్టల్ పైకి 1.5 లక్షల చేనేత పనివారలను తీసుకురావడం జరిగింది.

ఉత్పాదకతను పెంచడం, మార్కెటింగ్ సామర్థ్యాలను పెంచి, మెరుగైన ఆదాయాలు హామీ ఇచ్చేందుకు 124 చేనేత ఉత్పాదక కంపెనీలను వివిధ రాష్ట్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది.

చేనేత రంగంలో నమూనా (డిజైన్) ఆధారిత అద్భుతాలను సృష్టించేందుకు, చనేతి కార్మికులకు, ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, సౌకర్యం కల్పించేందుకు, శాంపుల్ / ఉత్పత్తి మెరుగుదల అభివృద్ధి కోసం నమూనా కోశాగారాలను, డిజైనర్లను అందుబాటులోకి తేవడాన్ని సృష్టించేందుకు, నిర్మించాలన్న లక్ష్యంతో ఎన్ఐఎఫ్ టి ద్వారా ఢిల్లీ, ముంబై, వారణాసి, అహ్మదాబాద్, జైపూర్, భువనేశ్వర్, గువాహతిలో వీవర్స్ సర్వీస్ సెంటర్లు (డబ్ల్యుఎస్ సి) లలో డిజైన్ రిసోర్స్ సెంటర్లను (డిఆర్‌సి)లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమాచారాన్ని జౌళి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీమతి దర్శనా జర్దోష్ గురువారం రాజ్యసభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానం ద్వారా వెల్లడించారు.

ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం.. 60 గేట్లు ఎత్తివేత



అమరావతి, జులై 23:ఏపీలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ప్రకాశం బ్యారేజీకి గంట గంటకు వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజీకి పెద్దఎత్తున వరద నీరు చేరుతోంది. కృష్ణా జిల్లాలో గడిచిన 48 గంటల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ నుంచి వస్తున్న వరద నీరు.. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షంతో ప్రకాశం బ్యారేజీ నిండుకుండను తలపిస్తోంది. ఇన్ ఫ్లో 52,561 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 50 వేల క్యూసెక్కులుంది. ప్రస్తుతం బ్యారేజీ నీటి మట్టం 12 అడుగులకు చేరింది. దీంతో అధికారులు ప్రకాశం బ్యారేజీ 60 గేట్లు ఒక అడుగు మేర ఎత్తి దిగువకు వరద నీరు వదులుతున్నారు.

వేములవాడలో లోతట్టు ప్రాంతంలో జలమయమైన వార్డులకు ఆర్థిక సాయం

రాజన్న సిరిసిల్ల, జులై 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతంలో జలమయమైన 13 వ వార్డు మరియు 10 వ వార్డ్ ప్రాంతాలనుమున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు , మున్సిపల్ పాలకవర్గ సభ్యులు శుక్రవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతంలో ఉన్న వీరి ఇంటికి నీళ్లు రావడంతో వీరు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంపై ఎమ్మెల్యే రమేష్ బాబు దృష్టికి తీసుకు పోగా వారు వెంటనే స్పందించి జిల్లా అధికారులతో చర్చించి వీరికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకులు అందివ్వాలని చెప్పడం జరిగిందని దానిలో భాగంగానే శుక్రవారం ప్రభుత్వం తరపున నగదు మరియు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. అలాగే మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో మధ్యాహ్నం మరియు రాత్రి భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని ఉండడానికి కూడా తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు, అలాగే వేములవాడ పట్టణంలో 7 వార్డులో మొన్న వర్షానికి కూలి శిథిలావస్థలో ఉన్న ఇంటిని కూడా సందర్శించి ప్రభుత్వం తరపున మరియు వైర్ వ్యక్తిగతంగా వైస్ చైర్మన్ ఇరువురికి కొంతమేర ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే ఉండడానికి వసతి ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ మునిందర్ మున్సిపల్ ఈ ఐ నరసింహ స్వామి మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు సిరిగిరి రాంచంద్రం ఇప్పపూల అజయ్,యాచమినేని శ్రీనివాసరావు, నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్ , కుమ్మరి శిరీష శ్రీనివాస్ కందుల శ్రీలత క్రాంతి, శంకర్ కోఆప్షన్ సభ్యులు సర్వర్ బాబున్ కట్కూరి శ్రీనివాస్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు చెట్లను రక్షించాలి

రాజన్న సిరిసిల్ల, జులై 23:(నేటినిజం ప్రతినిధి): పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చెట్లను రక్షించాలని వేములవాడ మున్సిపల్ 10 వ వార్డు కౌన్సిలర్ సిరిగి రి రాంచంద్రం (చందు)అన్నారు. శుక్రవారం రోజున పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఆ వార్డులో మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రామచంద్రం మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి పౌరుడు తీసుకోవాలన్నారు. వాతావరణ కాలుష్యం తగ్గించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఎదురయ్యే సమస్యల నుంచి ఎంఎస్ఎంఈలకు ఉపశమనం కలిగించేలా చర్యలు

న్యూఢిల్లీ, జులై 23:దేశంలో ఎంఎస్ఎంఈ సంస్థల నమోదు ప్రక్రియను భారత ప్రభుత్వం మరింతగా సరళీకృతం చేసింది. ఇందుకు గాను ఈ ఏడాది 2020 జూలై 1వ తేదీన 'ఉదోగ్ ఆధార్ మెమోరాండం' (యుఏఎం) స్థానంలో కొత్తగా 'ఉదయం రిజిస్ట్రేషన్' (యుఆర్) తీసుకువచ్చారు. యుఆర్ ఖర్చు లేకుండా, పారదర్శకంగా, ఆన్‌లైన్‌లో, ఇబ్బంది లేకుండా ఉంటుంది. దీనిలో స్వీయ-ప్రకటనపై ఆధారపడి అనుమతులను జారీ చేస్తారు. దీనికి ఎటువంటి పత్రాలు అవసరం లేదు. ఐటీఆర్ మరియు జీఎస్‌టీఐఎన్‌తో ఆటోమేటిక్ ఇంటిగ్రేషన్ ఉంది. కోవిడ్-19 మహమ్మారి రెండోదశ వ్యాప్తి నెలకొని ఉన్న సమయంలోనూ ఎంఎస్ఎంఈలు కొత్తగా యుఆర్‌లో నమోదవుతూనే వస్తున్నాయి. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ)/ గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం (ఆర్ఈజీపీ) / మైక్రో యూనిట్ల అభివృద్ధి డ రిఫైనాన్స్ ఏజెన్సీ (ముద్రా) వంటి పథకాల ప్రయోజనాలను ఎంఎస్ఎంఈలు పొందవచ్చు. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి వలన ఎదురయ్యే సమస్యల నుండి ఉపశమనం కలిగించేలా వివిధ ప్రకటనలు చేసింది. 2021 జూలైలో పీఎంఈజీపీ 2020-21 మధ్యకాలంలో ప్రాజెక్టులు మరియు ఉపాధి కల్పనల సంఖ్య వరుసగా 91,054 మరియు 7,28,432గా ఉంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ) కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడులతో సహా ఏ రాష్ట్రంలోనూ ఎంఎస్ఎంఈ ని ఏర్పాటు చేయలేదు. ఎంఎస్ఎంఈ రంగం ప్రైవేట్ వ్యక్తులను కలిగి ఉంటుంది. ఈ రంగంలో వ్యవస్థాపకులే స్వయంగా పెట్టుబడులు పెడుతారు. ఈ తరహా సంస్థల ప్రోత్సాహం మరియు అభివృద్ధి రాష్ట్ర పరిధిలోని విషయం. ఏదేమైనా, దేశంలో ఎంఎస్ఎంఈ ల యొక్క పోటీతత్వాన్ని పెంపొందించడానికి, అభివృద్ధి చేయడానికి, ప్రోత్సహించేలా ప్రభుత్వం వివిధ రకాల పథకాలు, కార్యక్రమాలు మరియు విధానపరమైన చర్యలను రాష్ట్రం / యుటీ ప్రభుత్వాల ప్రయత్నాల ద్వారా అందిస్తుంది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ), క్రెడిట్ లింక్డ్ క్యాపిటల్ సబ్సిడీ ఫర్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ స్కీమ్ (సీఎల్‌సీఎస్-టీయుఎస్), ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్, కాయర్, ఇంటర్‌నేషన్ కోఆపరేషన్ పథకంతో సహా ఎంఎస్ఎంఈల కోసం ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అనేక పథకాలను అమలు చేస్తోంది. ప్రొక్యూర్‌మెంట్ అండ్ మార్కెటింగ్ సపోర్ట్ స్కీమ్, సూక్ష్మ, చిన్న సంస్థలకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ కోసం పథకం, జాతీయ ఎస్సీ / ఎస్టీ హబ్ మొదలైన కార్యక్రమాలు ఉన్నాయి. ఈ పథకాల కింద వివిధ ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అన్ని అర్హత గల ఎంఎస్ఎంఈలకు అందుబాటులో ఉన్నాయి. సూక్ష్మ మరియు చిన్న ఎంటర్‌ప్రైజెస్ ఆర్డర్ 2012, పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ ఎస్సీ / ఎస్టీ యాజమాన్యంలోని ఎంఎస్ఈల నుండి 4 శాతం మరియు మహిళల యాజమాన్యంలోని ఎంఎస్ఈ నుండి 3 శాతం సేకరణను తప్పనిసరి చేసింది. ఈ సమాచారాన్ని కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి నారాయణ్ రాణే ఈ రోజు లోక్‌సభకు ఇచ్చిన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

మరో 20 ఏండ్లు టీఆర్ఎస్ పార్టీదే అధికారం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

కరీంనగర్, జులై 23: రాష్ట్రంలో మరో 20 ఏండ్లు టీఆర్ఎస్ పార్టీదే అధికారం అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్‌లో అర్హులైన లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేని పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ఇంటింటికీ నల్లా నీళ్లు, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పేద వర్గాలు అభివృద్ధి చెందేలా పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల ద్వారా అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మరిచిపోవద్దు.. హుజురాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

హుజురాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీకి జై కొట్టాలని మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌ను మరవొద్దు అని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను అమలు చేసి పేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు.

వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 23: : రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు ఖమ్మం కాల్వ ఒడ్డు మున్నేరు పరివాహక ప్రాంతాన్ని మేయర్ పునుకొల్లు నీరజ, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ అనురాగ్ జయంతి తో కలిసి మంత్రి సందర్శించారు. మున్నేరు వరద ఉధృతిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.వరద ముంపు ప్రాంతాల వారిని ఇప్పటికే స్థానిక నాయ బజార్ కళాశాలలో పునరావాసం కల్పించి నట్లు మీడియాకు వెల్లడించారు. వారికి భోజనం, తాగునీరు, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వరద ఉధృతిపై సహాయక చర్యలకై అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలగలేదని, అయిన ప్పటికీ అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉన్నామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పొంగుతున్న వాగుల వద్ద తగు హెచ్చరికలను, వేరే దారులను సూచించే గుర్తులు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా వర్షకాలంలో గ్రామాల మధ్య ఉన్న చిన్నచిన్న వాగులను దాటేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మధ్యాహ్నం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో కూడా వరద ఉధృతిని పరిశీలించనున్నామని, అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరద ఉధృతి, సహాయక చర్యలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

కేసీఆర్ మరో అంబేద్కర్‌గా మిగిలిపోతారు : మోత్కుపల్లి

హైదరాబాద్ , జులై 23:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు ప్రశంసల వర్షం కురిపించారు. బీజేపీకి రాజీనామా చేసిన సందర్భంగా మోత్కుపల్లి మీడియాతో మాట్లాడారు. దళితుల సంక్షేమం కోసం దళిత బంధు పథకం అమలుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దళితుల గుండెల్లో అంబేద్కర్ వారసుడిగా కేసీఆర్ మిగిలి పోతారు. దళిత బంధును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. దళితులందరూ సీఎం కేసీఆర్ అండగా నిలబడి హుజురాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి. ప్రతి ఊరు, ప్రతి వాడలో దళిత బంధు పథకంపై అవగాహన కల్పించేందుకు దండోరా వేయాలన్నారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి దరువు వేశారు.

కేసీఆర్‌పై విశ్వాసంతోనే బీజేపీకి రాజీనామా

సీఎం కేసీఆర్‌పై విశ్వాసంతోనే బీజేపీకి రాజీనామా చేశాను అని మోత్కుపల్లి నర్సింహులు స్పష్టం చేశారు. ఈ దేశంలో దళితులు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నారు. దళితులను గౌరవించాల్సిన అవసరం ఉంది. దళిత బంధు గురించి సీఎం కేసీఆర్ స్వయంగా తనకు ఫోన్ చేసి చెప్పారు. దళిత బంధు కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం తప్ప దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టే ధైర్యం చేయలేదు. రైతుబంధు మాదిరిగా దళిత బంధును మాత్రమే అని నర్సింహులు పేర్కొన్నారు. దళితుల ఖాతాల్లో వేస్తామని సీఎం కేసీఆర్ మాటిచ్చారు. ఒక్కో దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఇస్తున్న మొనగాడు కేసీఆర్ అని నర్సింహులు పేర్కొన్నారు.

రవి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సత్యవతి

మహబూబ్‌నగర్, జులై 23: వరద ప్రవాహానికి వాగులో పడి చనిపోయిన తాటి రవి(26) మృతదేహానికి మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ ప్రభుత్వ దవాఖాన వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా, జిల్లాలోని బయ్యారం, మెట్ల తిమ్మాపురం వద్ద వ్యవసాయ పనుల నిమిత్తం వాగు దాటి వెళ్తుండగా రవి వాగులో పడి చనిపోయిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ బిందు, బయ్యారం పీఏసీఎస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ కోటిరెడ్డి, అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్ తదితరులు ఉన్నారు.

ఆత్మహత్యలు పరిష్కారం కాదు.. ఆత్మవిశ్వాసంతో జీవించాలి

వనపర్తి, జులై 23 : వనపర్తి జిల్లా కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న బీటెక్ విద్యార్థి లావణ్య కుటుంబాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదు.. ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించారు. సమస్యలు ఉంటే పక్కవారితో పంచుకోవాలి తప్ప మనసులో పెట్టుకుని బాధపడొద్దన్నారు. లావణ్య సోదరుడు భరత్‌పై చదువుకు సాయం అందిస్తామన్నారు. ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని లావణ్య కుటుంబ సభ్యులకు మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రానికి ఆగస్టు 2 వరకు డెడ్‌లైన్

అమరావతి, జులై 23:స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హై కోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే..ఈ పిటిషన్ ను ఈ ఇవాళ హై కోర్టు విచారించింది.

విచారణ ప్రారంభమైన అనంతరం దీనిపై కౌంటర్ దాఖలుకు వారం రోజుల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కేంద్ర ప్రభుత్వ తరపు న్యాయవాది కోరారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మాజీ జేడీ లక్ష్మీనారాయణ తరఫు న్యాయవాది అభ్యంతరాలు తెలిపారు. కౌంటర్ దాఖలు విషయంలో కేంద్ర సర్కారు తాత్సారం చేస్తోందని చెప్పారు.

ఈ నెల 29న బిడ్డింగ్‌కు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకుంటోందని వివరించారు. దీంతో బిడ్డింగ్ పై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు చెప్పింది. అయితే, బిడ్డింగ్ వంటివి ఉండబోవని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దీంతో ఆగస్టు 2లోపు కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అదే రోజు చేపడతామని చెప్పి వాయిదా వేసింది.

తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించడానికి హనీ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన - కె.వి.ఐ.సి.

న్యూఢిల్లీ, జులై 23:హనీ మిషన్ కార్యక్రమాన్ని, ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రిత్వ శాఖ పరిధిలోని, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కె.వి.ఐ.సి) 2017-18 సంవత్సరంలో ప్రారంభించింది. తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించడానికి, గ్రామీణ భారతదేశంలో, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల్లోని, రైతులు, ఆదివాసీలు, నిరుద్యోగ యువతకు నిరంతర స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం కింద, లబ్ధిదారులకు తేనెటీగలను పెంచుకోడానికి పెట్టెలు, సజీవ తేనెటీగలు, సాధన వస్తు సామాగ్రి తో పాటు తగిన శిక్షణ కూడా ఇస్తున్నారు. ఈ కార్యక్రమం కింద, ఇంతవరకు, మొత్తం 15,445 మంది లబ్ధిదారులకు అవసరమైన సహాయాన్ని అందజేయడం జరిగింది.

దీనితో పాటు, ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న, 'సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల పథకం' (ఎస్.ఎఫ్.యు.ఆర్.టి.ఐ) కింద, సాంప్రదాయ తేనెటీగల పెంపకం దారులను సమూహాలుగా ఏర్పాటు చేసి, వారికి కొత్త యంత్రాలు, శిక్షణ వంటి సదుపాయాలు సమకూర్చడం ద్వారా వారికి స్థిరమైన ఉపాధి కల్పించడం జరుగుతోంది. ఈ పథకం కింద, 13,388 తేనెటీగల పెంపకం దారులకు లబ్ధి చేకూరే విధంగా, 68.65 కోట్ల రూపాయల భారత ప్రభుత్వ ఆర్థిక సహాయంతో, తేనెటీగల పెంపకం దారులకు చెందిన 29 సమూహాలను ఆమోదించడం జరిగింది.

వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ తేనెటీగల పెంపకం మరియు హనీ మిషన్ (ఎన్.బి.హెచ్.ఎం) పథకం కింద, ఈ రంగం సమగ్ర వృద్ధికి, శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించడం జరుగుతోంది. ఈ చర్య, వ్యవసాయ, వ్యవసాయేతర కుటుంబాలకు జీవనోపాధి సహాయం తో పాటు, ఆదాయం, ఉపాధి కల్పనకు దారితీస్తోంది.

హనీ మిషన్ యొక్క మూల్యాంకనం / అంచనా అధ్యయనం చేసే పనిని, కె.వి.ఐ.సి., ముంబైలోని క్రిసిల్ (గతంలో - క్రెడిట్ రేటింగ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) సంస్థ కు కేటాయించింది.

కె.వి.ఐ.సి. అమలుచేస్తున్న హనీ మిషన్ కార్యక్రమం కింద, 2021-22 ఆర్థిక సంవత్సరంలో బుందేల్ ఖండ్ ప్రాంతంలో 80 మంది తేనెటీగల పెంపకం దారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా 08 స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగింది.

కేంద్ర, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ నారాయణ్ రాణే ఈ రోజు లోక్-సభకు సమర్పించిన లిఖిత పూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని పొందుపరిచారు.

2021-22 విద్యా సంవత్సరంలో బిబిఎ,బీఎస్సీ ,బీటెక్ ,ఎంబీఏ, ఎంఎస్సీ కోర్సుల్లో చేరడానికి దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 23:2021-22 విద్యా సంవత్సరంలో బిబిఎ,బీఎస్సీ ,బీటెక్ ,ఎంబీఏ, ఎంఎస్సీ కోర్సుల్లో చేరడానికి దరఖాస్తుల స్వీకరణ గడువును నేషనల్ రైల్ అండ్ ట్రాన్స్ పోర్ట్ ఇన్స్టిట్యూట్ (ఎన్ఆర్టిఐ)పొడిగించింది. వడోదరలో రైల్వే మంత్రిత్వశాఖ నెలకొల్పిన నేషనల్ రైల్ అండ్ ట్రాన్స్ పోర్ట్ ఇన్స్టిట్యూట్ డీమ్డ్ యూనివెరిస్తుంటీగా గుర్తింపు పొందింది. 12వ తరగతి ఫలితాలు, జేఈఈ మెయిన్స్, విశ్వవిద్యాలయాల అండర్ గ్రాడ్యుయేట్ ఫలితాలు, ప్రవేశాల నిర్వహణ, విద్యా సంవత్సర నిర్వహణపై తాజాగా ఏఐసీటీఈ, యూజీసీ చేసిన మార్పులను దృష్టిలో ఉంచుకుని ఎన్ఆర్టిఐ ఈ నిర్ణయం తీసుకుంది.

విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బిబిఎ,బీఎస్సీ ,ఎంబీఏ, ఎంఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి ఆగస్ట్ 21వరకు,బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి సెప్టెంబర్ 15వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని ఎన్ఆర్టిఐ వైస్ ఛాన్సలర్ అల్కా అరోరా మిశ్రా తెలిపారు. కోవిడ్ తో పాటు 12 తరగతి ఫలితాల ప్రకటన, విశ్వవిద్యాలయాల పరీక్షల ఫలితాల వెల్లడి, జేఈఈ పరీక్షల నిర్వహణలో చేసిన మార్పులు, మార్గదర్శకాల జారీ లో వచ్చిన మార్పుల తో విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అల్కా అరోరా తెలిపారు. తమ ముందు ఉన్న అవకాశాలను పరిశీలించి ఎన్ఆర్టిఐ లాంటి ప్రముఖ విద్యా సంస్థలో చేరడానికి వారికి వీలు కల్పించాలని దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించామని అన్నారు.

ప్రవేశ పరీక్ష కోసం విద్యార్థులు లిలిలి.నితీబితి.వటబీ.తిని లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్ లైన్ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తారు.

దేశంలోని వివిధ కేంద్రాల్లో

మరో 20 ఏండ్లు టీఆర్ఎస్ పార్టీదే అధికారం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

కరీంనగర్, జులై 23:రాష్ట్రంలో మరో 20 ఏండ్లు టీఆర్ఎస్ పార్టీదే అధికారం అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్‌లో అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేని పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ఇంటింటికీ నల్లా నీళ్లు, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పేద వర్గాలు అభివృద్ధి చెందేలా పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల ద్వారా అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మరిచిపోవద్దు.. హుజురాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

గొర్రెల పంపిణీతో యాదవులకు ఆర్థిక స్థిరత్వం

వనపర్తి, జులై 23: : గొర్రెల పంపిణీతో యాదవులకు ఆర్థిక స్థిరత్వం వస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా గొర్రెల కాపరుల సంఘం పాలకవర్గంతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉపాధి అవకాశాల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏ రంగంలో ఉపాధి ప్రజలకు లభిస్తుందో ఆ రంగం మీద ప్రత్యేక దృష్టి పెట్టి అందుకు అవసరమైన చేయూతను అందిస్తుందన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీతో గ్రామాలలో మత్స్యకారులకు ఉపాధితో పాటు ప్రజలకు అందుబాటులో పౌష్టికాహారం లభిస్తుందన్నారు. రెండో విడత గొర్రెల పంపకంలో గొర్రె కాపరుల సంఘం పాలకవర్గం ప్రత్యక్షంగా పాల్గొని శ్రద్ధ తీసుకోవాలన్నారు.

వనపర్తి పట్టణంలో మిగిలిపోయిన రెండు సొసైటీల సభ్యులకు గొర్రెల పంపిణీని ఈ విడతలో చేపడుతామన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ఎన్సీడీసీ (నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్) నిధుల కోసం కేంద్రమంత్రిని కలుస్తామని మంత్రి తెలిపారు.

హుజురాబాద్‌లో కేసీఆర్‌కు ఆ 412 ఓట్లు ఖాయం

హైదరాబాద్ , జులై 23:హుజురాబాద్ ఉపఎన్నికలో గెలుపు కోసం టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వ్యూహాలు రచిస్తున్నారు. క్యాస్ట్ పాలిటిక్స్ పై దృష్టి సారించిన కేసీఆర్.. హుజురాబాద్ ఓటర్లపై లెక్కలు వేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల రూపాయాలు విడదుల చేసిన సీఎం.. దళిత బంధు పథకంపై ఫోకస్ పెట్టారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకం పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలో సోమవారం ఆ ప్రాంత వాసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దళిత బంధు పథకం అమలు, కార్యాచరణపై తొలి అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు కలిపి నలుగురికి ఆహ్వానం అందింది. అలాగే ప్రతి మున్సిపాలిటీలోని ఒక్కో వార్డు నుంచి నలుగురు చొప్పున.. మొత్తం 412 మంది దళిత పురుషులు మహిళలు ఈ సదస్సులో పాల్గొంటారు. వారితో పాటు 15 మంది రిసోర్సు సిబ్బంది కూడా పాల్గొంటారు. మొత్తం 427 మంది హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన దళితులు ఈ అవగాహన సదస్సులో పాల్గొనున్నారు.

అయితే, ఈ సమావేశం ఓ హుజురాబాద్ ఉప ఎన్నిక స్టంట్ అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. హుజురాబాద్ లో ప్రధానంగా బీసీ ఓట్లు అధికంగా ఉన్నాయి. ఇక, రెడ్డి, ఎస్సీ ఓట్లు కీలకం కానున్నాయి. ఈటలకు బీసీ సామాజిక వర్గాల్లో మంచి పట్టుంది. దీంతో బీసీ ఓట్లు టీఆర్ఎస్ పడతాయా? లేదా ? అనుమానం వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలపై దృష్టి పెట్టిన కేసీఆర్.. ముందుకు హుజురాబాద్ లీడర్ కౌశిక్ రెడ్డిని పార్టీలో చేర్చుకున్నారు. తద్వారా రెడ్డి సమాజిక వర్గం ఓట్లు టీఆర్ఎస్ కు పదేలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఇక ఉపఎన్నికల్లో దళిత సామాజిక వర్గ ఓట్లు కీలకంగా మారాయి. దీంతో ఆయా వర్గానికి ప్రధాన్యం ఇవ్వడం కోసం సీఎం కేసీఆర్.. దళిత బంధుతో స్కెచ్ వేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్నిక ఏదైనా ఒక గెలవు ఓటములను ఒక్క ఓటే నిర్ణయిస్తుంది. సీఎం సమావేశానికి మొత్తంగా 412 మంది దళితులు హాజరవుతున్నారు. దీంతో ఆ ఓట్లు టీఆర్ఎస్ కే ఉంటాయని టీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి.

హుజూరాబాద్‌లో మొత్తం 2.05 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇందులో బీసీలు 1.02 లక్షలు. ఓసీ ఓటర్లు 40 వేలు, ఎస్సీ ఓటర్లు 52 వేలు, ఎస్టీ ఓటర్లు 2 వేలకుపైగా, మైనార్టీ ఓటర్లు 9 వేల మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో సగం మంది ఉన్న బీసీలపై కూడా టీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. మెజార్టీ కులాలైన పద్మశాలి, ముదిరాజ్, మున్నూరుకాపు, గౌడ, యాదవ, ఇతర బీసీ కులాల ఓట్లు టీఆర్ఎస్‌కు పడేలా ప్రణాళికలు రచిస్తోంది. ఆ కులాలకు చెందిన పార్టీ సీనియర్ నేతలను ఇక్కడ రంగంలోకి దింపాలని యోచిస్తోంది. ఈ క్రమంలోనే పద్మశాలి ఓటర్లను గులాబీ పార్టీ వైపు తిప్పుకునేందుకే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణను పార్టీలోకి ఆహ్వానించారనే ప్రచారం జరుగుతోంది. ఈటల బలమైన బీసీ నేత కావడంతో ఆయా సామాజికవర్గాల నేతలతోనే ఆయనకు చెక్ పెట్టాలని టీఆర్?ఎస్? ప్లాన్? చేస్తోంది. 52 వేల ఓట్లు ఉన్న ఎస్సీలకు దళిత బంధు పథకంతో ఆకర్షించడం ద్వారా అన్ని వర్గాల ఓట్లు తమకే పడి మెజార్టీ సాధించాలన్నది కేసీఆర్ ప్లాన్ గా తెలుస్తోంది.

ఇదిఇలా ఉంటే.. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల బాధ్యతలను ఐదుగురు మంత్రులకు సీఎం కేసీఆర్ అప్పగించారు. సగానికిపైగా కేబినెట్‌ను హుజూరాబాద్‌లోనే మోహరించాలని కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఉద్యమ నేతలందరికీ బైపోల్ టాస్క్ అప్పగించారు. ఎన్నిక పూర్తయ్యే వరకూ వారంతా మరో పని ముట్టుకోవద్దని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ కూడా నియోజకవర్గంలో ఆధిపత్యం చాటేకుందుకు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రులు గంగుల కమలాకర్‌తోపాటు టీఆర్ఎస్ నేతలు అందరూ హుజురాబాద్ టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేసేలా నిర్దేశం చేస్తున్నారు. మొత్తం మీద కేసీఆర్ ఓట్ల లెక్కలపై సర్వత్ర ఆసక్తికర చర్చ సాగుతోంది.

యడియూరప్పను తొలగించేందుకు బీజేపీ హైకమాండ్ కుట్ర!

బెంగళూర్, జులై 23:: జులై 26న ముఖ్యమంత్రిగా వైదొలగుతానని కర్నాటక సీఎం బీఎస్ యడియూరప్ప సంకేతాలను పంపడంతో లింగాయత్ వర్గానికి చెందిన వివిధ మఠాధిపతులు, సన్యాసులు భగ్గుమంటున్నారు. యడియూరప్పకు ఇప్పటికే పలువురు స్వామీజీలు మద్దతు పలకగా ఆయనపై కాషాయ పార్టీ అగ్రనేతలు కుట్రపన్నారని తాజాగా కొత్తూర్ వీరశైవ శివయోగ మందిర్ స్వామీజీ సంగన బసవ స్వామి సంచలన ఆరోపణలు చేశారు. యడియూరప్పను దించేందుకు బీజేపీ హైమాండ్ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

కాగా ఈ నెల 25 వరకూ తాను వేచిచూస్తానని తదుపరి సీఎం ఎవరనేదా నిపై కేంద్ర నేతలే ఓ నిర్ణయం తీసుకుంటారని యడియూరప్ప వ్యాఖ్యానించారు. పార్టీ అగ్రనాయకత్వం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ల ఆదేశాలు పాటించడం తమ బాధ్యతని అన్నారు. చివరినిమిషం వరకూ తాను రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతానని, ఆపై బీజేపీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు శ్రమిస్తానని యడియూరప్ప పేర్కొన్నారు.

ప్రాణం తీసిన థియేటర్ సీటు.. రూ.7 కోట్ల జరిమానా కట్టిన థియేటర్

హైదరాబాద్ , జులై 23:యూకేలో వింత ఘటన చోటు చేసుకుంది. 2018 మార్చిలో వీయూ ఎంటర్‌టైన్‌మెంట్‌కు చెందిన బర్మింగ్‌హామ్ స్టార్ సిటీలో 24 ఏళ్ల అతీక్ రఫీక్ సినిమా చూసేందుకు వెళ్లాడు. సీటులో కూర్చున్న తర్వాత.. మొబైల్, తాళం చేవి చేతులో నుంచి జారిపోయి సీటు కిందపడ్డాయి. దాన్ని వెతికేందుకు సీటు కింద తల పెట్టగా అది బిగుచుకుపోయింది. అతన్ని బయటకు తీసేందుకు చాలా శ్రమించాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతీక్ వెదడుకు తీవ్రగాయాలయ్యాయి. ఆ తర్వాత చికిత్స పొందుతూ మరణించాడు.

అయితే రఫీక్ భార్య భార్య అయేషా ఈ ఘటనను ఊరికే వదిలిపెట్టలేదు. థియేటర్‌లోని సీట్‌ని సరిగ్గా ఫిట్ చేయకపోవడం వల్లే తన భర్త మరణించాడని కోర్టును ఆశ్రయించింది. విచారణ తర్వాత బాధితురాలికి థియేటర్ యాజమాన్యం రూ. 7.67 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు సూచించింది. చూశారా.. ఒక్క సీటు ఎంత పని చేసిందో?

30 శాతం టెన్త్ మార్కులు, 70 శాతం ఫస్టియర్ మార్కులు

అమరావతి, జులై 23:ఏపీలో ఇంటర్ సెకండియర్ ఫలితాలు శుక్రవారం సాయంత్రం విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ ఫలితాలను విడుదల చేశారు. పరీక్షలు రద్దయిన నేపథ్యంలో.. టెన్త్ మార్కులు 30%, ఇంటర్ ఫస్టియర్ మార్కులు 70% ప్రాతిపదికగా సెకండియర్ ఫలితాలు ప్రకటించారు. పరీక్షల ఫలితాల కోసం examresults.ap.ac.in, bie. ap.gov.in, results.bie.ap.gov.in, results.apcfss.in వెబ్‌సైట్లను చూడండి.

కాగా ఏపీ వ్యాప్తంగా 5.10 లక్షల మంది ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఉన్నారు. రాష్ట్రంలో ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పూర్తయినప్పటికీ.. కరోనా కారణంతో థియరీ పరీక్షలు షెడ్యూల్ (మే 5 నుంచి 23 వరకు) ప్రకారం జరగలేదు. ఆపై సుప్రీంకోర్టు సూచనల మేరకు పరీక్షలు రద్దయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫలితాల వెల్లడికి అనుసరించాల్సిన విధానంపై సూచనల కోసం ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి ఛాయారతన్ నేతృత్వంలో హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సూచనల మేరకు టెన్త్, ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ప్రాక్టికల్స్ మార్కుల ఆధారంగా ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు మార్కులు ఇవ్వడంపై బోర్డు కసరత్తు జరిపి ఫలితాలను విడుదల చేశారు. అటు త్వరలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఉమ్మడి ఆదిలాబాద్‌లో కంట్రోల్ రూంల ఏర్పాటు

ఆదిలాబాద్, జులై 23:: అల్పపీడన ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గురువారం అతి భారీ వర్షాలు కురిశాయి. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి వరద వచ్చి చేరడంతో నిండుకుండల్లా మారాయి. నగరాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు జిల్లాల్లో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

కుమురం భీం జిల్లా వాంకిడిలో 27.30 సెంటీమీటర్ల వాన పడింది. 150 మండలాల్లో ముసురు కొనసాగు తోంది. వందల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నిర్మల్, భైంసా పట్టణాలు నీటమునిగాయి. గోదావరిలోని అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా ఉన్నాయి. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

ఇందులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని సహాయం కావాల్సినవారు 18004251939 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. ఉట్నూరు, నేరడిగొండ, బోథ్‌లో రెస్క్యూ బృందాలతో సహాయ చర్యలు ప్రారంభించారు. ఇక నిర్మల్‌లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. నిర్మల్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూం నంబర్ 7906283685న సంప్రదించవచ్చని అధికారులు వెల్లడించారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తడిసిముద్దయింది. నిర్మల్, ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల్లోని పలు మండలాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్ జిల్లాలో 35 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. స్వర్ణ, గడ్డన్నవాగు ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంతో వరద ఉధృతితో నిర్మల్, భైంసా పట్టణాలు నీట మునిగాయి.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

హైదరాబాద్ , జులై 23: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, సీఎం కేసీఆర్ చొరవతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

గురువారం శంషాబాద్‌లో పర్యటించిన ఆయన రూ. 19కోట్లతో నిర్మించనున్న రహదారుల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు కేటాయిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.

మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా 24న ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పాలకవర్గం సభ్యులు కలిసి కట్టుగా గ్రామాలను హరితవనాలుగా మార్చడం కోసం మొక్కలు నాటి గ్రీన్ గ్రామ పంచాయతీలుగా తయారు చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో ఎక్కడా లేదన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, శంషాబాద్ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్నీరాజు, వైస్ ఎంపీపీ నీలంనాయక్, ఎంపీడీవో వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటా : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ అర్బన్, జులై 23:: గురువారం రోజున ముంపుకు గురైన నిర్మల్ పట్టణంలోని ఉజెఖీ కాలనీలో రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం ఉదయం పర్యటించారు. కాలనీలోని బాధితులతో మాట్లాడి ముంపు సమయంలో బాధితులు ఎదుర్కొన్న సమస్యలను స్వయంగా తెలుసుకుని వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితులు ఎవరు అధైర్య పడవద్దని వారికి అండగా ఉంటామన్నారు. అధికారుల ద్వారా నష్టం అంచనా వేసి పరిహారం అందేలా చూస్తామన్నారు. ప్రకృతి విలయం కారణంగా సాధారణ ప్రజలతో పాటు రైతులు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి స్పష్టం చేశారు.

అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరు

–బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్

రాజన్న సిరిసిల్ల, జులై 23:(నేటినిజం ప్రతినిధి): అక్రమ అరెస్టులకు భయపడేది లేదని రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ అన్నారు. శుక్రవారం కుమ్మరి శంకర్ మాట్లాడుతూప్రశ్నించే గొంతుకలను చిద్రం చేసే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని అన్నారు. ప్రజా సమస్యల పట్ల న్యాయం చేయాలని నిరసన చేపడుతున్న ఇల్లంత కుంట మండల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి అరెస్టు చేయడం అనైతికంఅప్రజాస్వామికంమని అన్నారు

అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని ,ఏది ఏమైనా ఎన్ని అరెస్టులుచేసినప్రజాపోరాటాలుకొనసాగిస్తామని బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మంత్రి కేటీఆర్ 30 పడకల ఆసుపత్రి నిర్మాణ హామీ ఇచ్చి 38 నెలలు ఆవుతున్న ఇచ్చిన హామీ మాటను నిలబెట్టుకోవాలని 16 తేదీన బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీనాయకులు తెలిపిన నిరసన కార్యక్రమ దృష్ట్యా గురువారం గుట్టు చప్పుడు కాకుండా బీజేపీ నాయకులనుఅక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడమనేది హేయమైన చర్య. మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే సంకల్పంతో ప్రజల పక్షాన బీజేపీ నాయకులు పోరాటం చేస్తున్నప్పుడు సహకరించాల్సి పోయి రాజకీయ, అధికార ఒత్తిడి తో బెంద్రం తిరుపతి ని మరియు ఇతర బీజేపీ నాయకులను ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురయ్యేలా అరెస్ట్ లు చేయడం హీనమైన చర్య అనిశంకర్ అన్నారు

ఆయిల్ ఫెడ్ వెబ్, మొబైల్ యాప్‌పై ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు

హైదరాబాద్ , జులై 23: నూతనంగా ప్రారంభించిన టీఎస్ ఆయిల్ ఫెడ్ వెబ్ అదేవిధంగా మొబైల్ ఆధారిత యాప్‌పై సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లకు గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. నగరంలోని పరిశ్రమ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాలకే పరిమితం అయిన ఆయిల్ పామ్ సాగును సీఎం కేసీఆర్ గారు ముందుచూపుతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించటం జరుగుతుం దన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు రెండు జిల్లాలతో పాటు మరో ఐదు(గద్వాల, నారాయణపేట, సిద్దిపేట, జనగాం, మహబూబాబాద్) జిల్లాలను కేటాయించినట్లు తెలిపారు.

ఆయిల్ పామ్ సాగును వెగవంతం చేయటం కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థతో కలిసి టీఎస్ ఆయిల్ ఫెడ్ వెబ్ అదేవిధంగా మొబైల్ ఆధారిత యాప్ రూపొందించటం జరిగిందన్నారు. సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా రైతులు ఈ యాప్ ద్వారా భూమి వివరాలతో ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.అలాగే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా ఈ యాప్ ద్వారా రైతులకు అవసరమయ్యే మొక్కల వివరాలు తెలుపొచ్చన్నారు. యాప్ జీపీఎస్‌తో అనుసందానం అయి ఉండటం వలన రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ సాగుకు సంబందించిన ఫోటోలు, వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసే అవకాశం ఉందన్నారు.టెక్నాలజీ అభివృద్ధి ఆయ్యేకొద్ది శ్రమ తగ్గుతుందన్నారు. ప్రతీ ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఈ యాప్ పై అవగాహన ఉండాలన్నారు. ఆయా మండల అధికారుల సహకారంతో సమావేశాలు నిర్వహించి రైతులకు యాప్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

నా ఫోన్ ట్యాప్ అయ్యింది: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, జులై 23: పెగాసస్ హ్యాకింగ్ గురించి రాహుల్ గాంధీ స్పందించారు. తనకు చెందిన అన్ని ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు. మీడియాతో మాట్లాడుతూ రాహుల్.. తన ఫోన్ ట్యాపైందని, ఇదొక్కటే కాదు, అన్ని ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్లు ఆయన చెప్పారు. తాను జరుపుతున్న అన్ని సంభాషణలను మానిటర్ చేసినట్లు ఆయన ఆరోపించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నుంచి తనకు ఫోన్స్ వస్తుంటాయని, వాళు తన ఫోన్ ట్యాప్ చేశారని, తన సెక్యూర్టీని కూడా తన గురించి అడిగేవారన్నారు. ఎవరికీ భయపడేది లేదని, బెదిరింపులకు లొంగేదిలేదన్నారు. ఈ దేశంలో ఒకవేళ నువ్వు అవినీతి పరుడివో, దొంగవో అయితే అప్పుడు భయపడుతావని, నువ్వు ఏదీ కానప్పుడు, భయపడాల్సిన అవసరం లేదని రాహుల్ అన్నారు. పెగాసస్ స్పైవేర్ అంశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలన్నారు. పెగాసస్ స్పైవేర్‌ను ఇజ్రాయిల్ ప్రభుత్వం ఓ ఆయుధంగా పరిగణిస్తుందని, అలాంటి ఆయుధాన్ని సాధారణంగా ఉగ్రవాదులపై వాడాలని, కానీ ఈ దేశ ప్రధాని, హోం మంత్రులు.. వాటిని భారతీయ వ్యవస్థలు, వ్యక్తులపై వాడినట్లు రాహుల్ ఆరోపించారు.

నిజామాబాద్ జిల్లాలో దారుణం.. అనుమానంతో భార్యాపిల్లలను చంపిన భర్త

నిజామాబాద్, జూన్ జులై 23:నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో దారుణం జరిగింది.

అనుమానంతో ఓ భర్త తన భార్య, కూతురిని హత్య చేసాడు. వివరాల్లోకి వెళ్తే.. రుద్రూర్‌కు చెందిన మల్లీశ్వరీ, గంగాధర్ భార్యాభర్తలు. వారికి ఒక కూతురు ఉంది. కాగా ఇటీవల భార్య మల్లీశ్వరిపై భర్త గంగాధర్ అనుమానం పెంచుకున్నాడు. దీంతో గత కొన్ని రోజులుగా ఆమెను హింసిస్తున్నాడు.

ఈ క్రమంలో గురువారం భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. ఆవేశానికి లోనైన గంగాధర్ ఇంట్లో ఉన్న గొడ్డలితో మల్లీశ్వరి, కూతురు రుత్విక్‌ను తలపై నరికి హత్య చేశాడు. అనంతరం పోలీసులకు లొంగిపోయాడు. దీంతో ఏసీపీ రామారావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వివాహేతర సంబంధం కారణంగా ఈ హత్యలు జరిగినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

IN THE COURT OF THE HONORABLE XXVIIST ADDL CHIEF JUDGE. AT : SECUNDERABAD.

O.P.NO 677 of 2019.

Between;

M.Sulochana & Others.

...Petitioners.

AND

G.Bhoopal Reddy & Others.

...Respondents.

TO. R1 & R2.

1. G.Bhoopal Redy, S/O:G.Sanjeeva Reddy, R/o:H.NO- 17-4-227, Saidabad, Hyderabad, Telangana-500059. **(Driver)**

2. D.A.Keshavarao, S/O: D.Anjaiah, R/O: H.NO- 6-3-114, Prem Nagar, Khairathabad, Hyderabad. **(Owner)**

Please take notice that the above petitioners have filed the above O.P. for compensation for the death of M.Ramu, in R.T.A. against you and other Respondents. The above case is posted on **11-08-21,** for your appearance at about 10-30 A.M before the above said court. Hence you are hereby called upon to appear before the above said court on the above said date and time personally or through your counsel. If you are failed to appear the matter will be decided in your absence.

(By the order of the court)

Sri. K.Chandrashekar, Advocate

Secunderabad.

ఛాలెంజ్‌తో స్నేహ దినోత్సవంలో లోమోటిఫ్ రింగ్స్ 'దోస్తి రీమిక్స్‌డ్'

హైదరాబాద్ , జులై 23:మీకు ఇష్టమైన పాటకి మీ బెస్ట్ ఫ్రెండ్‌తో ఒక వీడియోను సృష్టించండి అద్భుతమైన వన్‌ప్లస్ నార్డ్ అఇ 5ఉ ఒక్కొక్కటి గెలుచుకునే అవకాశాన్ని పొందండి. సరిగ్గా చెప్పాలంటే, నిజమైన స్నేహం దొరకదు, అది సంపాదించాలి. స్నేహ దినోత్సవంతో, మన స్నేహితుల కోసం దీన్ని ఎలా ప్రత్యేకంగా తయారు చేయాలో, వారికి ఏమి బహుమతి ఇవ్వాలనే దానిపై మనం బిజీగా ఉన్నాము. ఈసారి, ప్రముఖ వీడియో-షేరింగ్ సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్ లోమోటిఫ్, మీ తాజా దోస్తి రీమిక్స్‌డ్ ఛాలెంజ్‌ను?ప్రకటించింది. మీ కోసం, మీ స్నేహితుడి కోసం పెద్ద ప్రణాళికలను కలిగి ఉంది. ఈ శుక్రవారం నుండి ప్రారంభించి జూలై 30 వరకు, ఈ నవాలు దేశవ్యాప్తంగా ఉన్నస్నేహితులకు వారి ఫేవరైట్ పాటలో వారి బెస్ట్ ఫ్రెండ్‌తో కలిసి డ్యాన్స్ చేయడం ద్వారా వీడియోలను రూపొందించడానికి అద్భుతమైన బహుమతులు గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది. అధికారిక చదోస్తి రీమిక్స్‌డ్ ఛానెల్‌కు సభ్యత్వాన్ని పొందడం, వాటి పనితీరును రికార్డ్ చేయడం ప్రచార ఛానెల్‌లో దోస్తి రీమిక్స్‌డ్ అనే హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించి వీడియోలను పోస్ట్ చేయడమ